క్లుప్తంగా

నిధుల మంజూరుకు వినతి

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని కోరుతూ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఆ గ్రామ నాయకులు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి ఉన్నారు.

సరుకుల పంపిణీ

కేతేపల్లి: మండలకేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆడెపు శాంసన్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. శాంసన్ దీనస్థితిని తెలుసుకున్న కేతేపల్లి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి చందా రంగయ్య బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం, నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చందా రామ్మూర్తి, సాల్మన్ పాల్గొన్నారు.

చండూరు : గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం చండూరులో 20 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, బోడ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పత్తిచేల పరిశీలన



పత్తి పంటను పరిశీలిస్తున్న రైతులు

మునుగోడు: మండలంలోని బీరేల్లిగూడెం గ్రామంలో బుధవారం రైతులకు పత్తి ప్రదర్శన క్షేత్రాన్ని నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన దోటి విజయ్‌కుమార్ అనే రైతు తన మూడు ఎకరాల భూమిలో ఓ ప్రముఖ కంపెనీకి చెందిన పత్తి విత్తనాలు వేయగా ఎకరం దాదాపు 14 క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చింది. దీంతో మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఆ పత్తి పంటను పరిశీలించి సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంపెనీ జనరల్ మేనేజర్ వాసా శంకర్‌రావు, డీలర్ చంద్రమౌళి, మేనేజర్ మాద నర్సింహ పాల్గొన్నారు.

గీత కార్మికులకు అవగాహన

కనగల్ : కల్లుగీత కార్మికులు కాటమయ్య రక్షణ మోకు ఉపయోగించే విధానంపై పర్వతగిరి, జియడవల్లి గ్రామాల్లో ఎక్సైజ్ పోలీసులు బుధవారం శిక్షణ ఇప్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ బి ప్రసాద్, ఎస్ఐ బాలవర్ధన్, హెడ్ కానిస్టేబుల్ శ్రీను, ట్రైనర్స్ కొండ వెంకటేశం, గీతా కార్మికులు పాల్గొన్నారు.

నేటి నుంచి శిక్షణ

మర్రిగూడ : మండలంలోని 20 గ్రామపంచాయతీల నీటి సరఫరా సహాయకులు గురువారం నుంచి చింతపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జి.వెంకటేశ్వర్లు కోరారు.ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు యూసుఫ్, నజీరా ఉన్నారు.

ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

జిల్లావ్యాప్తంగా బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు మహిళలు తీరొక్క పూలతో ఎంగిలి పువ్వు బతుకమ్మను పేర్చి ఆలయాల్లో, గ్రామ ప్రధాన కూడళ్లలో ఒక చోట చేర్చారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ.. ఆడి పాడి సందడి చేశారు. అనంతరం కుంటల్లో చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



నల్లగొండ పట్టణంలోని రామగిరి రామాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లగొండ పట్టణంలోని పద్మావతినగర్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లగొండ పట్టణంలోని రామకోటి స్తూప ఆలయం వద్ద..



నల్లగొండ పట్టణంలో బతుకమ్మలను పేర్చుతున్న మహిళలు



నల్లగొండ పట్టణంలోని బోయివాడలో గంగపుత్ర సంఘం కార్యాలయం ఎదురుగా..



నకిరేకల్ : డాక్టర్స్ కాలనీలో..



మునుగోడు : మార్కండేయ ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లగొండ పట్టణంలోని వివేకానందనగర్‌లో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



నాంపల్లి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లగొండలో బతుకమ్మను తీసుకెళ్తున్న యువతి



చండూరు మున్సిపల్ కేంద్రంలో..



నల్లగొండ పట్టణంలోని వీటీకాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లగొండ టౌన్ : శాంతినగర్‌లో బతుకమ్మను తీసుకెళ్తున్న చిన్నారి



కేతేపల్లి: కొండకిందిగూడెంలో..



కట్టంగూర్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చిట్యాల : బాలాజీ నగర్‌లో..



నల్లగొండలోని రాక్‌హిల్స్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మునుగోడు : కిష్టాపురంలో..



నల్లగొండ పట్టణంలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు



బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న మహిళ

డిజిటల్ కార్డుల పంపిణీకి జమస్థాన్‌పల్లి ఎంపిక

మునుగోడు: ప్రభుత్వం నూతనంగా అందించనున్న డిజిటల్ కార్డుల పంపిణీకి మునుగోడు మండలంలోని జమస్థాన్‌పల్లి గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేశారు. ఆ గ్రామంలో నివాసం ఉంటున్న 588 మంది వివరాలను గురువారం నుంచి ఇంటింటి సర్వే చేపట్టేందుకు ఎంపీడీఓ, తహసీల్దార్ ఆధ్వర్యంలో ఒక్కో టీమ్‌లో 5 సభ్యుల చొప్పున రెండు టీమ్‌లను ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యులందరికీ కలిపి ఒక కార్డుతోపాటు కుటుంబంలోని ఒక్కొక్కరికి మరొక కార్డు చొప్పున అందించేందుకు ఏర్పాట్లు చేశారు. రోజుకు ఒక టీమ్ 30 ఇళ్ల చొప్పున వివరాలు సేకరించి సాయంత్రం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.

నేటి నుంచి కల్యాణోత్సవాలు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని కంఠమహేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గౌడ సంఘం అధ్యక్షుడు కొంపెల్లి యాదయ్య తెలిపారు. ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు ఉత్సవాలు జరుగనున్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

హ్యాండ్ బాల్ పోటీలకు చెర్వు అన్నారం విద్యార్థి



జశ్వంత్‌కుమార్

కట్టంగూర్ : మండలంలోని చెర్వుఅన్నారం ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి ఇరుగు జశ్వంత్‌కుమార్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం కందాల రమ, వ్యాయాయ ఉపాధ్యాయుడు చింతమల్ల పుల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1న యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు హైస్కూల్‌లో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి అండర్ 17 పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు నారాయణపేట జిల్లా కోస్గీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే 68వ రాష్ట్ర స్థాయి అండర్ 17 హ్యాండ్‌బాల్ చాంపియన్ షిప్‌లో విద్యార్థి పాల్గొంటారని హెచ్ఎం తెలిపారు.

పిడుగుపడి రెండు ఆవులు మృతి

కట్టంగూర్: పిడుగుపాటుతో రెండు ఆవులు మృతిచెందాయి. చెర్వుఅన్నారం గ్రామంలో బుధవారం జరిగింది. చెర్వుఅన్నారం గ్రామానికి చెందిన రైతు పల్లె గిరి తన ఆవులను చెరువు సమీపంలో మేపుతుండగా సమీపంలో పిడుగుపడి పెద్ద శబ్దం రావటంతో రెండు ఆవులు అక్కడికక్కడే మృతిచెందాయి.

మహాత్మా గాంధీకి ఘన నివాళి

నల్లగొండ టూటౌన్: మహాత్మాగాంధీ ఆశయ సాధనకు కృషిచేద్దామని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని రామగిరిలో గల గాంధీ పార్కులో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, ఇన్‌చార్జ్ ఆర్డీఓ శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసీల్దార్ శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు యామ కవిత, గోగుల శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, టీఎస్‌జీఓస్ అధ్యక్షుడు నాగిళ్ల మురళి, డాక్టర్ ఎం.ఎ.ఖాన్, బాబా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల నివాళి

గాంధీ జయంతి సందర్భంగా బుధవారం రామగిరి సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, గోలి మధుసూదన్‌రెడ్డి, పోతెపాక సాంబయ్య పాల్గొన్నారు.

నల్లగొండ: నల్లగొండలోని ఎఫ్‌సీఐ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి నిర్వహించారు. రఘుపతి, బిల్లా శ్రీనివాసరావు, సతీష్‌రెడ్డి, సంధ్య, అజయ్ పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: గాంధీ జయంతి సందర్భంగా అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో రామగిరిలోని గాంధీ పార్కులో గల గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఏఐపీఎస్‌వో జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి, అనంతుల శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, గుర్రం వెంకట్‌రెడ్డి, డా.ఎ.ఎ.ఖాన్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ

నల్లగొండ టౌన్: గాంధీ జయంతిని పురస్కరించుకుని ఐఎంఏ నీలగిరి శాఖ నల్లగొండ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్ఎల్‌బీసీలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్లు పుల్లారావు, అనితారాణి, హరినాథ్, రవీందర్‌రెడ్డి, శోభా మహేష్ పాల్గొన్నారు.



నల్లగొండ టూటౌన్: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

వాకర్స్ ఆధ్వర్యంలో ..

నల్లగొండ రూరల్: వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఎన్జీ కాలేజీ ఆవరణలో నిర్వహించారు. విశ్వం ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్‌చారి, జగన్, లింగమూర్తి, బాల్సన్ నాయక్, నాగార్జున, నరసింహ, నర్సింహాచారి పాల్గొన్నారు.

తిప్పర్తి : తిప్పర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి నర్సింహ స్వామి, మాజీ సర్పంచ్ రొట్టెల రమేష్, జాకటి మోష, ఏపీఎం శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్‌లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : గాంధీ జయంతి వేడుకలను నకిరేకల్‌లో ఘనంగా జరుపుకున్నారు. గాంధీ విగ్రహానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఎమ్మెల్యే వీరేశం సతీమణి వేముల పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, పూజర్ల శంభయ్య, దైద రవీందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, గాజుల సుకన్య, యాతాకుల అంజయ్య, గుండా నరేందర్, అంజన్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఈఓ అంబటి అంజయ్య, ఎంపీఓ చింతమల్ల చలపతి, గిరి, శేఖర్ తదితరులున్నారు.

చిట్యాల: మున్సిపాలిటీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జయలక్ష్మీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ వీరేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల పాన్నం లక్ష్మయ్యగౌడ్ పాల్గొన్నారు.



నకిరేకల్ : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : మహాత్మా గాంధీ జయంతిని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ సుధాకర్, ఆర్ఐ తరుణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భారత్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, వడ్డే భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, సూపరింటెండెంట్ భవాని, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మహాత్మాగాంధీ జయంతి వేడుకలు బుధవారం మండలంలో ఘనంగా జరిగాయి. తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ సుందరయ్య, మండల విద్యాధికారి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: మండల వ్యాప్తంగా గాంధీ జయంతిని నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతోపాటు వివిధ పార్టీల కార్యాలయాల్లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మర్రిగూడ : మండలంలోని గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎంపీడీఓ జి.చినమునయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో గాంధీ జయంతి సందర్భంగా అన్నదానం



నల్లగొండ : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు



చిట్యాల: వెలిమినేడులో ..



చండూరు : ఎంపీడీఓ కార్యాలయంలో..



మునుగోడు: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



ఎన్జీ కళాశాల ఆవరణలో పుస్తకం అందజేస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నల్లగొండ టూటౌన్: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్‌తో కలిసి రోడ్లు ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇంటితో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరకుండా ఉంటాయన్నారు. కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్‌రెడ్డి, గోగుల శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.



రోడ్డును శుభ్రం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్, వైస్ చైర్మన్ తదితరులు

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నకిరేకల్ : కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం నకిరేకల్‌లో సీపీఎం కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక కృష్ణ జెండా ఆవిష్కరించారు. వంటెపాక వెంకటేశ్వర్లు, ఏర్పుల నరేష్, నాగార్జున, జమదగ్ని, రాములు, గాదరి అంజయ్య, లింగయ్య, ఇద్దయ్య, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

చిట్యాల: పట్టణంలోని శ్రీకనకదుర్గా ఆలయంలో గురువారం నుంచి జరగనున్న శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు పూర్తి చేశారు. ఉత్సవాల సందర్భంగా దుర్గా అమ్మవారికి భక్త మార్కెండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలోని అర్చకులకు అప్పగించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బొబ్బలి పాండురెడ్డి, మూడ సుదర్శన్, పోలా భాస్కర్, భక్త మార్కెండేయ పద్మశాలి సంఘం ప్రతినిధులు జెల్లా మనోహర్, జెల్లా సత్తయ్య, గంజి వెంకటేశం, వనం అంజయ్య, వలకీర్తి రమేష్ పాల్గొన్నారు.

వర్షానికి నేలవాలిన వరిపైరు

కేతేపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం కురిసిన వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. ఈదురు గాలులతో కురిసిన వర్షంతో కోత కోసే దశలో ఉన్న వరి పొలాలు నేలవాలాయి. వర్షానికి పగిలిన పత్తి చెట్టుపైనే తడిచి నల్లగా మారే అవకాశముందని రైతులు వాపోతున్నారు.

తొలిసారి బతుకమ్మ వేడుకలు జరుపుకున్న దళితులు



తిరుమలరాయునిగూడెం గ్రామంలో బతుకమ్మలతో దళిత మహిళలు

శాలిగౌరారం: మండలంలోని తిరుమలరాయునిగూడెం గ్రామానికి చెందిన దళిత మహిళలు తొలిసారి బుధవారం ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ నాటి జీవన, ఆర్థిక, సామాజికపరమైన ఇబ్బందుల కారణంగా పూర్వకాలం నుంచి బతుకమ్మ పండుగను జరుపుకోలేదన్నారు. తొలిసారిగా బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నందున ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఘనంగా గట్టుప్పల మండల ఆవిర్భావ దినోత్సవం

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల రెండో ఆవిర్భావ దినోత్సవాన్ని ఉద్యమ నాయకుడు ఇడం కైలాసం ఆధ్వర్యంలో గట్టుప్పల్ మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు సత్తయ్య, మోదుగు బాల్‌రెడ్డి, పోరెడ్డి ముత్తిరెడ్డి, ధర్మానాయక్, పగిళ్ల యాదయ్య, కోడె రమేష్, గడ్డం కృష్ణయ్య, రాంబాబు, నీల నరసింహ, కొంగరి వెంకటేశం, సంజీవ, గోవర్ధనాచారి తదితరులు పాల్గొన్నారు.